'బిఎస్‌ఎన్‌ఎల్ సేవలు మెరుగు పరచాలి'

ప్రజాశక్తి - కాకినాడ

బిఎస్‌ఎన్‌ఎల్ నెట్ వర్క్ సేవలను మెరుగు పరచాలని సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బిఎస్‌ఎన్‌ఎల్‌పై ప్రజలకు చాలా నమ్మకం ఉందన్నారు. ప్రయివేటు నెట్ వర్క్‌లు ఎన్ని వచ్చినా బిఎస్‌ఎన్‌ఎల్‌కు వినియోగదారుల కొదువ లేదన్నారు. ఇటీవల కాలంలో నెట్ వర్క్ సేవలు సక్రమంగా లేకపోవడం వల్ల వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రయివేటు నెట్ వర్క్ కంపెనీల వ్యాపారం కోసం బిఎస్‌ఎన్‌ఎల్ సేవలకు అంతరాయం కలిగిస్తున్నారనే అనుమానాలు కల్గుతున్నాయని అన్నారు. నగర పరిసర ప్రాంతాల్లో బిఎస్‌ఎన్‌ఎల్ మొబైల్ నెట్‌వర్క్ సేవలు మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

నాణ్యమైన విద్య..మిథ్య

- 'ప్రయివేటు'పై పర్యవేక్షణ కరువు అరకొర
- ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధుల కొరత
- నాక్ గుర్తింపు లేని విద్యాసంస్థలు ఎన్నో
- యుజిసి లక్ష్యానికి తూట్లు

కాకినాడ లోని ఓ ప్రయివేటు కళాశాలలో కిక్కిరిసి కూర్చొన్న విద్యార్థులు(ఫైల్)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

నాణ్యమైన ఉన్నత విద్య మిథ్యగానే మారుతోంది. పలు ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు సమస్యల నడుమే చదువులు సాగిస్తున్నారు. ముఖ్యంగా ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు వ్యాపారమే పరమావధిగా భావిస్తూ నానాటికి విద్యా ప్రమాణాలను దిగజారుస్తున్నారు. విద్యార్థి దశలో వారి ఉద్యోగావసరానికి ఉన్నత విద్య ఎంతో ముఖ్యం. అటువంటి ఉన్నత విద్య నాణ్యతా ప్రమాణాల ప్రకారం అందని దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా కళాశాలల్లో కనీస సౌకర్యాలు కనిపించడం లేదు. ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారు. ఉన్నత విద్యలో నాణ్యతను పెంచి నైపుణ్యమైన మానవ వనరుల అభివృద్ధి చేయాలని విశ్వవిలయాల నిధుల మంజూరు సంస్థ (యుజిసి) లక్ష్యంగా పెట్టుకున్నా అవి నెరవేరడం లేదు. యుజిసి లక్ష్యాలకు ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలు తూట్లు పొడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. ఈ నేపథ్యంలో దేశంలో ఉన్నత విద్య అందిస్తున్న విద్యా సంస్థలన్నీ తప్పనిసరిగా జాతీయ మదింపు, గుర్తింపు సంస్థ(నాక్) గుర్తింపు పొందాలని యుజిసి, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) గతంలో మార్గదర్శకాలు జారీ చేశాయి. కానీ అమలు మాత్రం ఎక్కడా కానరావట్లేదు.

ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 399 డిగ్రీ, పీజీ, ప్రొపెషనల్, లా, బీఎడ్, ఫార్మసీ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు ఉన్నాయి. వీటిలో 46 మాత్రమే న్యాక్ గుర్తింపు పొందాయి. మిగిలిన కళాశాలలు అసౌకర్యాల చెరలో కొట్టుమిట్టాడుతుండగా గుర్తింపుకు దూరంగా ఉన్నాయి.

అరకొర సౌకర్యాలే గతి

ప్రభుత్వ కళాశాలల్లో సైతం మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. సెట్, నెట్‌లలో క్వాలిఫై అయిన అధ్యాపకులను మాత్రమే నియమించాలి. కానీ పలు కళాశాలల్లో గెస్ట్, కాంట్రాక్ట్ అధ్యాపకులే బోధిస్తున్నారు. 80 శాతం రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాకినాడ జిల్లాలో ఆరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, రెండు ఎయిడెడ్ కాలేజీలు ఉండగా 220 మంది రెగ్యులర్ అధ్యాపకులు ఉండాలి. ప్రస్తుతం 85 ఖాళీలు ఉండగా వీటి స్థానంలో పార్ట్ టైం అధ్యాపకులను నియమించి బోధన సాగిస్తున్నారు. కొన్ని చోట్ల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. సరైన ల్యాబులు, లైబ్రరీలు అందుబాటులో లేవు. మరుగుదొడ్ల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బాలికల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో కనీస సౌకర్యాలు కరువవుతున్నాయి. కాకినాడలోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి, రెండు, మూడు సంవత్సరాల్లో అన్ని గ్రూపుల్లో 3,500 మంది చదువుకుంటున్నారు. ఇక్కడ సరిపడా తరగతి గదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకులు లేరు. మరుగుదొడ్లు, ల్యాబ్స్, లైబ్రరీ, త్రాగునీరు సమస్యలున్నాయి. అలాగే కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, తుని వంటి ప్రాంతాల్లో పలు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో సైతం ఇరుకు గదుల్లోనే బోధన సాగిస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు.

భారీగా ఫీజులు వసూలు చేస్తున్నా...

పలు ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయి. కాని విద్యాసంస్థల్లో సౌకర్యాలు పట్ల కనీస శ్రద్ధ చూపడం లేదు. దీంతో అరకొర సౌకర్యాల నడుమ విద్యార్థులు చదువులను పూర్తి చేస్తున్నారు. ఉన్నతాధికారుల నియంత్రణ కొరవడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 80 శాతం ప్రయివేటు విద్యాసంస్థల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

న్యాక్ గుర్తింపు ఇలా...

న్యాక్ ఉన్నత విద్యాసంస్థలను మదింపు చేసి తగిన గుర్తింపు జారీ చేస్తుంది. పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను, బోధన, అభ్యసన, మూల్యాంకన పద్ధతులు, పరిశోధన, వినూత్న ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థుల సంక్షేమం, పరిపాలన, నాయకత్వం, యాజమాన్య పద్ధతులను పరిగణలోకి తీసుకుంటారు. ఈ సంస్థ నియమించిన టీమ్ ఆయా కాలేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి 8 కేటగిరీల్లో ఏ ప్లస్,ప్లస్, ఎప్లస్, బిప్లస్, ప్లస్, బిప్లస్, బి,సి,డి గ్రేడ్లు కేటాయిస్తుంది. అయితే ప్రభుత్వం గతేడాది న్యాక్ గుర్తింపు తప్పనిసరి అని ప్రకటించినా పలు యజమాన్యాలు ఈ విషయంలో నిబంధనలు ఏ మాత్రం పాటించడం లేదు. ఈ నేపథ్యంలో అర్హత గల అధ్యాపకులను నియమించి, మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రభుత్వం నిబంధనలను ప్రకారం ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజులను క్రమబద్ధీకరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిరసన ర్యాలీలో పాల్గొన్న ముస్లిం మహిళలు

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ముస్లిం, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం వక్ఫ్ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా ముస్లిం వక్ఫ్ జేఎసి ఆధ్వర్యంలో ముస్లింలు నగరంలో కదంతొక్కారు. నగరంలోని మెయిన్ రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ముస్లిం వక్ఫ్ జెఎసి కో కన్వీనర్, ప్రముఖ న్యాయవాది జవహర్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో వక్ఫ్‌ను కాపాడండి, రాజ్యాంగాన్ని కాపాడండి, రక్షించండి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ షాన్ మోహన్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు జవహర్ అలీ, నజ్మాలు, ఇమామ్ గౌస్మొహిద్దీన్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ముస్లిం, మైనారిటీలు తీవ్రంగా వ్యతిరేస్తున్నట్లు చెప్పారు. వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లిం దాతలు తమ అభీష్టం మేరకు ముస్లిం సమాజం కోసం దానం చేశారని గుర్తు చేశారు. ఆ ఆస్తులు ప్రభుత్వాలకు సంబంధం లేదన్నారు. ఈ చట్టం వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పాదర్శకత, జవాబుదారీతనం, సామర్థ్యాన్ని పెంచడానికి ఉద్దేశించినది కాదన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వక్ఫ్ జెఎసి నాయకులు తాజువుద్దీన్, అబ్దుల్ బషీరువుద్దీన్, రహ్మాన్ఖాన్, రహీం, కుతుబుద్దీన్, జిలాని దురాని, ఇమామ్లు అబ్దుల్ రజాక్ రిజ్వీ, గౌస్ మొహిద్దీన్, మాజీ కార్పొరేటర్ తహీరాఖాతూన్, జామాతే ఇస్లాం హింద్ నాయకురాలు నజ్మా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎస్‌సిల నిరసన

ప్రజాశక్తి - శంఖవరం

ఎస్‌సిల నిరసనకు మద్దతు తెలుపుతున్న వైసిపి నాయకులు

శంఖవరంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేయడాన్ని నిరసిస్తూ గ్రామంలో ఎస్‌సిలు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. తక్షణమే దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న దళితులకు వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. బుధవారం నిరసన శిబిరాన్ని వైసిపి పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు సరమర్ల మధుబాబు సందర్శించారు. అంబేద్కర్ విగ్రహం పట్ల అవమానకర రీతిలో వ్యవహరించిన దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణం దోషులపై చర్యలు తీసుకోకపోతే వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు భవిష్యత్ ఆందోళనకు కార్యాచరణ చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాయి శ్రీనివాస్, గంటా భాస్కర్, దళిత సంఘాల నాయకులు ముఖే వీరబాబు, అపురూప్, రాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కి వినతిపత్రం ఇస్తున్న ఈశ్వరరావు

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

గ్రామాల్లో నెలకున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరంగి, తాళ్ళరేవు, గాడిమొగ పంచాయతీలలో జరిగిన గ్రామసభల్లో పలువురు నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు. బుధవారం కోరంగి పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామ సభకు సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, వార్డు సభ్యులు సంగాడి శ్రీను, స్థానికులు రేవు వాసు సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా నేటికీ వేట నిషేధ పరిహారం ఇవ్వలేదని, మత్స్యకారులు ఏమి తిని బ్రతకాలని మత్స్య శాఖ అధికారులను నిలదీశారు. బొడ్డు చిన వెంకటాయపాలెం తాగునీటి చెరువు వ్యర్థాలతో కలుషితం అవుతుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు వాడ్రేవు వీరబాబు కోరారు. కోరంగిలోని కమ్యూనిటీ భవనానికి మల్లాడి సత్యలింగం నాయకర్ పేరు పెట్టాలని అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వైదాడి నూకరాజు సర్పంచ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, ఎంపిటిసి పోతుల రత్నకుమారి, ఉప సర్పంచ్ భైరవమూర్తి, మాజీ సర్పంచ్ బర్రే లక్ష్మీనరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఆర్‌ఎస్‌కెల ద్వారా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - కాకినాడ

అధికారులు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులతో చర్చిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయం, సహకార, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోలు కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కనీస మద్దతు ధర అమలు, రైతు సేవా కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు, తేమ శాతం, సిఎంఆర్, బ్యాంకు గ్యారంటీలు, గోనె సంచులు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఆరు గాలం కష్టపడి పండించిన పంటను కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయడానికి వీలు లేదన్నారు. కనీస మద్దతు ధరపై రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం సేకరణకు 225 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతు సేవా కేంద్రంలోని టెక్నికల్ అసిస్టెంట్ రైతుల కళ్లాల వద్దకు వెళ్ళి ధాన్యాన్ని పరిశీలించి డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెహికల్ మూమెంట్ జీపిఎఫ్ ట్రాక్ చేసి మిల్లుకు పంపించాలన్నారు. రైతులు తాము పండిచిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకుని మోసపోకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు మాత్రమే అమ్మాలన్నారు. జిల్లాలో నేటి వరకు 300 మంది రైతుల నుంచి సుమారుగా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులను, హమలీలు, రవాణాకు అవసరమైన వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జీపీఎస్ తో కూడిన వాహనాల్లో రవాణా చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటరావు, పౌరసరఫరాల సంస్థ డిఎం ఎం.దేవులానాయక్, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్.సీతా రామరాజు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పాడా పీడీ ఎ.చైత్రవర్షణి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ బుల్లిరాణి, రాష్ట్ర రైస్ మిల్స్ అసోసియేషన్స్ సెక్రెటరీ వి.సూర్యప్రకాశ్‌రావు, జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్స్ ప్రెసిడెంట్ ఎన్.రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇవిఎం, వివిప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎం, వివిప్యాట్ లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివిప్యాట్ గోదామును ఆయన పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ ఎస్.మల్లిబాబు, తహశీల్దార్ వి.జితేంద్ర, ఎన్నికల డిటి ఎం.జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రతిభను చాటిన విద్యార్థినిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని మల్లేపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జి.మాధురి అన్నారు. బుధవారం మండలంలోని మల్లేపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించారు. ఈ క్యాక్రమంలో సర్పంచ్ బల్రెడ్డి గంగరాజు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ప్లస్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 24 మంది పరీక్షలు రాయగా 15 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. సీనియర్ ఇంటర్ పరీక్షలకు హాజరైన 8 మందిలో ఐదుగురు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అనంతరం ఎంపిసి విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఏడాకుల సూర్యతేజకళ్యాణి, బైపిసి విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన సియాధుల కృపాలావణ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్, జి.రాజబాబు, ఇవివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న ఫీల్డ్ అసిసెంట్లు

ఉపాధి హామీ చట్టంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధమని సంఘ జిల్లా అధ్యక్షుడు కడమటి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సంక్షేమ సంఘం నాయకులు ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎం.సత్యనారాయణమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు అందర్నీ పంచాయతీ ఉద్యోగులుగా గుర్తించాలని, 10 సంవత్సరాల సర్వీస్ కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లను క్రమబద్ధీకరించాలని, మండలం యూనిట్‌గా తీసుకుని అంతర్గత బదిలీలు చేయాలని, పూర్తి స్తాయిలో హెచ్‌ఆర్ పాలసీతో హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, గ్రాడ్యుటీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశం కల్పించాలని, పరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2016 నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచలేదని వెంటనే వేతనాలు పెంచాలని, విద్యార్హతలు ఆధారంగా ఫీల్డ్ అసిస్టెంట్లను కంప్యూటర్ ఆపరేటర్లుగా, టెక్నికల్ అసిస్టెంట్లుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నుంచి నల్ల రిబ్బన్‌లు ధరించి విధులకు హాజరవుతున్నామన్నారు. ఈనెల 21న తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా విధులకు వెళ్లకుండా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 28 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు ఇనుకొండ శ్రీనివాస రావు, కార్యదర్శి తలారి ప్రశాంతి, కోశాధికారి అరసాడ ముసలబ్బాయి, నాయకులు ఎన్‌పిఎస్.చంద్రశేఖర రావు, కె.వీరబాబు, జి.వీర్రాజు, కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

విద్యార్థిని హేమజ్యోతిని అభినందిస్తున్న మంత్రి లోకేష్

హేమజ్యోతిని అభినందించిన మంత్రి లోకేష్

ప్రజాశక్తి - తుని

మండలంలోని హంసవరంలో ఉన్న ఎపి మోడల్ స్కూల్లో ఎంఇసి గ్రూపు చదివిన గింజల హేమజ్యోతిని రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అభినందించారు. నిబంధత, లక్ష్యాల సాధన ఉంటే అంధత్వం అడ్డురాదని ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన హేమజ్యోతిని ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో మంత్రి నివాసంలో 'షైనింగ్ స్టార్స్ 2025' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో హేమజ్యోతిని మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా హేమజ్యోతి మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, పాఠశాలలో ఉన్న ప్రమాణాలతో విజయాన్ని అందుకున్నట్లు తెలిపింది. ఈ విజయంలో తనకు వెన్నంటే ప్రోత్సహించిన పాఠశాల ప్రిన్సిపల్ పుల్లా పద్మజ, ఇతర ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

సిపిఎం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌బిఐ మేనేజర్

నాగులాపల్లి గ్రామంలో ఆటో స్టాండ్ వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య స్మారకంగా ఈ మజ్జిగ కేంద్రాన్ని ఎస్‌బిఐ మేనేజర్ అరుణోదయ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అమ్మ స్కూల్ అధినేత పెనుమల్లు కృష్ణారెడ్డి మజ్జిగ, కూలింగ్ వాటర్‌ను విజయ్ ప్యూర్ వాటర్ అధినేత బి.ఆంజనేయరెడ్డి సరఫరా చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.రాజ్‌కుమార్, మండల నాయకులు జి.అప్పారెడ్డి, కె.నాగేశ్వరావు, కెవివి.సత్య నారాయణ, జివి.సుబ్బిరెడ్డి, వి.సత్యనారాయణ, డి.సోమరాజు, ఎ.వాసు, ఎం.సూరి బాబు, లక్ష్మి, భవాని, శివదుర్గ ఆటో యూనియన్ అధ్యక్షులు పల్లా రెడ్డి పాల్గొన్నారు.

మాస్ లీవ్ ఇవ్వాలని అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి - కాకినాడ

పీడికి వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నేతలు

మినీ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 21వ తేదీన విజయవాడలో జరగనున్న ధర్నాకు మాస్ లీవ్ ఇవ్వాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి, జిల్లా కార్యదర్శి ఎంకె.జ్యోతి కోరారు. బుధవారం ఐసిడిఎస్ పీడీ విజయ్‌కుమారికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 6830 మంది మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా మార్చాలని, మినీలకు మే నెలలో సెలవులు ఇవ్వాలని, మినీ వర్కర్లుకి పదోన్నతులు కల్పించాలని, మెయిన్ వర్కర్స్‌తో సమానంగా వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 21న విజయవాడలో ధర్నాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీలు విజయవాడ తరలివెళ్లేందుకు వీలుగా మాస్ లీవ్‌ను ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీలు చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

'కాళ్ల' విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కిర్లంపూడి

స్థానిక పిహెచ్‌సి ఎదురుగా ఉన్న స్థలంలో టిడిపి నాయకుడు స్వర్గీయ కాళ్ల దొంగబాబు విగ్రహ ప్రతిష్టాపన కోసం బుధవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. సర్పంచ్ గుడాల శ్రీలత, మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, నాయకులు తూము కుమార్, కుర్ల చిన్నబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో 7 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు దొంగబాబు కుమారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే ఎస్‌సిల అభివృద్ధి

ప్రజాశక్తి - కాకినాడ

కూటమి పాలనలోనే ఎస్‌సిల అభివృద్ధి సాధ్యమని టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కొల్లాబత్తుల అప్పారావు అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సిల అభివృద్ధి కోసం వివిధ కార్పొరేషన్ల ద్వారా నిధులు అందిస్తున్నట్లు చెప్పారు. వైసిపి పాలనలో ఏ ఒక్క కార్పొరేషన్ ద్వారా ఒక్క పైసా కూడా విడుదల చేయలేదన్నారు. వర్గీకరణతో ఎస్‌సి సామాజికవర్గంలోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చవిల కొండబాబు, బుంగా నాగరాజు, కాకర శ్యామ్, తూళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

తృణధాన్యాలపై అవగాహన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు తృణధాన్యాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. మండలంలోని చేబ్రోలు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో తృణధాన్యాలలో ఉండే పోషకాలను వివరించారు. తృణధాన్యాలు తీసుకోవడం ద్వారా పాల ఉత్పత్తి బాగా ఉంటుందని, అలాగే అండాశయ క్యాన్సర్ వంటివి రాకుండా ఉంటాయని, పిల్లల్లో ఊబకాయం సంబంధించి సమస్యలు రాకుండా ఉండటమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మానసదేవి వివరించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి
-ఆందోళనకు దిగిన బంధువులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని వెంకటనగరం-కొత్తూరు రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతలూరు గ్రామానికి చెందిన అన్నదమ్ములు నందవరపు వీరబాబు (20), నందవరపు కృష్ణ బైక్‌పై కొత్తూరు ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి ఇంటికి వెళ్తుండగా వెంకటనగరం చెరువు సమీపంలో యుజి.పురం వైపు వెళ్తున్న బోర్ వెల్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నందవరపు వీరబాబు (20) తలకి తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ వెనుక కూర్చున్న నందవరపు కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన కృష్ణను 108 వాహనంలో ప్రత్తిపాడు సిహెచ్‌సి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో మృతిని, క్షతగాత్రుని కుటుంబీకులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి రామచంద్రపురం

ద్రాక్షారామ-రామచంద్రపురం మెయిన్ రోడ్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి చెందాడు. కె.గంగవరం గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి కేశవ (36) అముజూరులో హెచ్‌పి గ్యాస్ గొడౌన్ నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి రామచంద్రపురం వైపు నుంచి బైకుపై వస్తుండగా లక్ష్మీ థియేటర్ వద్ద మరో బైకును ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయాలైన కేశవను కాకినాడ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ బుధవారం మతి చెందినట్లు పోలీసులు తెలిపారు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రావతి

మేడేను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి పిలుపునిచ్చారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీల సమావేశం ప్రాజెక్టు కోశాధికారి హేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడే వారోత్సవాల్లో అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. పెరిగిన గ్యాస్ ధరతో చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఉచిత గ్యాస్‌ను అందరికి వర్తింపచేసిన ప్రభుత్వం అంగన్‌వాడీలకు మాత్రం ప్రభుత్వ పథకాలు దక్కకుండా చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, ప్రాజెక్టు నాయకులు అల్లాడి లక్ష్మీ, టి..హేమలత, నాగ సత్యవతి, గని లక్ష్మి, మరియా, చిన్నారి, లోవ, సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రీ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మాపురం భూముల రీ సర్వే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ 9 బృందాలు ఈ సర్వేలో పాల్గొన్నాయన్నారు. సర్వే డిటి దుర్గాభవాని ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సామేరు, విఆర్ఓ యేసుప్రసాద్, గ్రామ సర్వేయర్ జి.చిన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించాలని వినతి

ప్రజాశక్తి - కరప

స్థానిక శహపురం డ్రెయినేజీ కాలువ భూముల ఆక్రమణలను తొలగించాలని పలువురు రైతులు కోరారు. బుధవారం నక్కావారిపేట రైతులు తహశీల్దార్ ఎన్.సత్యనారాయణను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కొంగోడు గ్రామానికి చెందిన మేడిశెట్టి రామకృష్ణ కాలువ భూములను ఆక్రమించి ఆక్వా చెరువులను సాగు చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంట అనంతరం, చెరువులలో వచ్చే వ్యర్థ జలాలను డ్రెయినేజీలో మోటార్ల ద్వారా తోడు వేయడంతో పంట పొలాలు మునిగిపోయి పాడవుతున్నాయని. డ్రెయినేజీ భూమిని తన అసలు భూమిలో కలుపుకుని ఆక్వా సాగు చేయడం వల్ల తమ పొలాలు నాశనం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గుబ్బల సత్యనారాయణ, నక్క కృష్ణ, బల్ల ఉదయ్‌కుమార్, నక్క సత్యనారాయణ, బుడితి శ్రీను, గుబ్బల బాల సూర్యనారాయణ, గుబ్బల లోవరాజు పాల్గొన్నారు.

నూకాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయ హుండీలను బుధవారం లెక్కించారు. దేవదాయ శాఖ అధికారులు కె.సోమరాజు, కుయ్యేరు ఇఒ కెవిబి.వేణుగోపాల్, కాజులూరు ఇఒ డి.శ్రీనివాసరావు సమక్షంలో 34 రోజులకు సంబంధించిన హుండీలను తెరిచి లెక్కింపు జరిపారు. రూ.11,81,458 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

ఘనంగా కందుకూరి జయంతి

పెద్దాపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ స్థానిక బోట్ క్లబ్ వద్ద కందుకూరి వీరేశలింగం పంతులు 178వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సజ్జన సమాజ్, ఇన్టిగ్రేటెడ్ హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సజ్జన సమాజ్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షులు కట్టమూరి రాజేష్ మాట్లాడారు. కందుకూరి వీరేశలింగం పంతులు జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో విల్సన్, దీపిస్వాని, సఫియ, రాజేష్, సలీం అర్జున్, రఫీబ్, సుధీర్, భాష, అఖిల్, ఆర్య పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో కందుకూరి వీరేశలింగం జయంతిని ఘనంగా నిర్వహించారు. పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిసిసి గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు మాట్లాడారు. తెలుగు వీరేశలింగం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, మహా పాతిన రాంబాబు, దారపురెడ్డి కృష్ణ చైతన్య గీతాలను ఆలపించారు. ఈ సభలో సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, జనసేన నాయకులు లక్ష్మణ్ దివాకర్, అమృత, నమ్రత పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మన పెద్దాపురం ఫేస్‌బుక్ ఆధ్వర్యంలో కందుకూరి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు పెద్దిరెడ్డి నరేష్, అడబాల లక్ష్మీ, నాగలక్ష్మి, భుజంగరావు, వడ్డి సత్యనారాయణ, దేవర రాజేష్‌కుమార్, నవీన్ నాని, కొరుకొండ ప్రశాంత్, ఆనంద్ పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో కందుకూరి జయంతిని నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కందుకూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీలక్ష్మి, జి.బేబీరాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయిలు వేయాలి

ఐద్వా ఆధ్వర్యంలో నినాదాలు చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - కరప

గ్రామంలో ఇంటింటికీ కుళాయిలు వేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి కోరారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆశాజ్యోతికి ఐద్వా ఆధ్వర్యంలో పాత మార్కెట్ శివాలయం వీధి మహిళలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికీ మహిళలు దూర ప్రాంతాల నుంచి తాగునీటిని బిందెలతో తెచ్చుకోవడం విచారకరమని అన్నారు. జల జీవన పథకంలో ఇంటింటికి కుళాయిలు వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. శాశ్వతంగా తాగునీరు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు చెత్త తొలగించడం, డ్రెయినేజీలో పూడికను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. భర్త చనిపోయి ఏడాది కావస్తున్నా ఒంటరి మహిళకు పెన్షన్‌ను అందించలేదని అన్నారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ ఆశాజ్యోతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జి.భూలక్ష్మి, సిహెచ్.వెంకటలక్ష్మి, మేడిశెట్టి దుర్గా, ఎం.మణిదేవి, సత్యవేణి, ఎం.దుర్గ పాల్గొన్నారు.

గ్యాస్ ప్రమాదాల నివారణపై అవగాహన

పిఠాపురంలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - పెద్దాపురం, పిఠాపురం

గ్యాస్ ప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ వినియోగంపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. గ్యాస్ సిలిండర్ ద్వారా అగ్నిప్రమాదం జరిగినప్పుడు మంటలను ఆర్పే విధానాన్ని డెమో ద్వారా వివరించారు. అలాగే అపార్ట్‌మెంటుల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో మంటలను అదుపులోకి తెచ్చే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్‌లు పిఆర్ఆర్.ప్రసాద్, ఎం.రామకృష్ణదొర, ఎన్.గీతాప్రసాద్, డిఒపి సిహెచ్.నాగేశ్వర్, ఎఫ్ఎంలు డి.నానాజీ, ఎం.రాజు పాల్గొన్నారు. అలాగే పిఠాపురంలోని జగ్గయ్య చెరువు ప్రాంతంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అపార్ట్‌మెంట్స్‌లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిఠాపురం అగ్నిమాపక అధికారి డి.రామకృష్ణరాజు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వరకూ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో ముగిసిన క్రికెట్ టోర్నమెంటు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య విశ్వ విద్యాలయంలో నిర్వహించిన ఆదిత్య క్రికెట్ టోర్నమెంటు బుధవారం ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిసింది. ఈ టోర్నమెంటులో 100కు పైగా జట్లు పాల్గొన్నాయి. విన్నర్‌గా ఆదిత్య యూనివర్సిటీ ఎంసిఎ మొదటి ఏడాది జట్టు నిలిచి ట్రోఫీతోపాటు, రూ.25 వేల నగదు బహుమతిని అందుకుంది. రన్నర్‌గా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నలజీ సిఎస్ఇ జట్టు నిలిచింది. ట్రోఫీతోపాటు, రూ.15 వేలు నగదు బ హు మ తి ని అందుకుంది. మూడో స్థానంలో ఆదిత్య యూనివర్సిటీ తృతీయ సంవత్సరం సివిల్ జట్టు నిలిచి ట్రోఫితోపాటు రూ.10 వేలు నగదు బహుమతిని అందుకుంది. ఈ ముగింపు వేడుకలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సెలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సెలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, డాక్టర్ ఎన్.రవి పాల్గొన్నారు.

'అధికారులు సమన్వయంతో పని చేయాలి'

ప్రజాశక్తి - కాకినాడ

వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని డిఆర్ఒ జె.వెంకట్రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఉల్లాస్ పథకంపై డిఆర్ఒ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకాన్ని రూపొందించిందన్నారు. దేశంలో 100 శాతం అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకోని పెద్దలను గుర్తించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, ఆర్థిక విద్యను అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి జిల్లాలోని 7 మున్సిపాలిటీలు, 20 మండలాలలో 26014 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వచ్చే నెల మే 5వ తేదీ నుంచి సెప్టెంబరు 18వ తేదీ వరకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సెప్టెంబర్ నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్స్ అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వరరావు రెడ్డి, డిపిఒ వి.రవి కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, ఐసిడిఎస్ పీడీ కె.విజయకుమారి, డిఆర్‌డిఎ ఎపిడి వి.జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డులో వేళంగి యువతి

వరల్డ్ రికార్డు అవార్డును అందుకుంటున్న వీరకన్య భవాని

ప్రజాశక్తి - కరప

వేళంగి గ్రామానికి చెందిన టెక్కలి వీరకన్య భవాని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించింది. సంగీతాభ్యాసంలో పాస్టర్ అగస్టిన్ ఇచ్చిన ఉచిత శిక్షణతో వీరకన్య భవాని, విజయవాడలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ విశేష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒక గంటలో అత్యధికంగా (1046) పియానో వాద్య ప్రదర్శన వీడియోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పారు. ఈ నెల 14వ తేదీన న హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో బ్రదర్ అనిల్ కుమార్, అగస్టిన్ డాండింగి వేణుగోపాల్ చేతుల మీదుగా ఆమె గిన్నిస్ వరల్డ్ రికార్డును అందుకుంది. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించడం జీవితంలో మరచిపోలేనిదని అన్నారు. సంగీతంపై ఉన్న ఆసక్తి వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

రోడ్ల నిర్మాణానికి చర్యలు

ఎంఎల్ఎను సత్కరిస్తున్న కాలనీవాసులు

ప్రజాశక్తి - యానాం

కనకాలపేట పరిధిలోని జమ్ముబాడవ గిరికాలనీ సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ తెలిపారు. బుధవారం గిరి కాలనీవాసులు ఎంఎల్ఎను కలిసి కాలనీలో నెలకున్న సమస్యలను వివరించారు. పదేళ్ల నుంచి రోడ్లు, డ్రెయిన్లు నిర్మించలేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. మట్టిరోడ్లు వల్ల వర్షం పడితే చిత్తడిగా మారుతుందని, వర్షాకాలం వచ్చేలోగా పకాక రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని కోరారు. ఎంపి, ఎంఎల్ఎ నిధులతో త్వరలోనే రోడ్డు, డ్రెయినేజీలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరికాలనీ వాసులు ఎంఎల్ఎను శాలువాతో సత్కరించారు.

తాగునీటిలో క్లోరిన్ శాతంపై అవగాహన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటిలో క్లోరిన్ శాతంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం గుజరాత్‌కు చెందిన నేషనల్ వాటర్ నిపుణులు పీటర్ ఆనంద్ థామస్‌బాయ్ ఉప్పాడ, అమీనాబాద్, కొనపాపపేట గ్రామాల్లో పర్యటించారు. రక్షిత మంచినీటి పథకం ద్వారా తాగునీరు సరఫరాపై ఆయన ఆరా తీశారు. అనంతరం అంగన్‌వాడీ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తాగునీటిలో క్లోరిన్ శాతాన్ని తనిఖీ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ శ్రీనివాస్, జెఇ రమణ, పంచాయతీ కార్యదర్శి ఆర్ఎస్.కుమార్, శ్రీనివాస్, అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి - కరప

స్థానికంగా ఉన్న ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో అంజు కంటి ఆసుపత్రి సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. ఎంఎల్ఎ పంతం నానాజీ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని జనసేన నాయకుడు బోగిరెడ్డి కొండబాబు ప్రారంభించారు. ఈ శిబిరంలో 225 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 15 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేకెటి దుర్గాప్రసాద్, బండారు మురళీ, సైనవరపు భవానీశంకర్, ఎఎంసి ఛైర్మన్ ముద్రగడ రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మవరం గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుదవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ముదునూరి మురళీకృష్ణంరాజు పాల్గొని విన్నర్‌గా నిలిచిన సామర్లకోట జట్టుకు గోల్డ్‌మెడల్, షీల్డ్‌తోపాటు, రూ.15 వేలు నగదు బహుమతిని అందజేశారు. రన్నర్‌గా నిలిచిన ఏలేశ్వరం జట్టుకు రూ.10 వేలు నగదు బహుమతిని సర్పంచ్ బెందుకుర్తి సుశీల అందజేశారు. మూడో స్థానంలో నిలిచిన ధర్మవరం జట్టుకు రూ.5 వేలు నగదు బహుమతిని పూబా కృపావరం అందచేశారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు, జువ్వల దొరబాబు, యాళ్ల యేసు, జువ్వల ముసలయ్య, దడాల అప్పన్నబాబు, వెంటిపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, D.No. 80-22-15/6, Jayasree Gardens, 4th Street, Rajahmundry, E.G.Distrct, A.P., PIN: 533101, I have changed my name from DONTAMSETTI SANTHOSH KUMARI (Old Name) to **DONTAMSETTI SANTOSHI KUMARI** (New Name). Hence forth Iam being called **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, for all purpose.

పడిపోయినవి

పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామానికి చెందిన అడ్డగర్ల గుణ వంశీ, S/o. సురేంద్రనాథ్ తెలియజేయునది ఏమనగా, నా స్టడీస్‌కు సంబంధించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల లిస్టులు జిరాక్స్ నిమిత్తం ది. 01-4-2025వ తేదీన పెద్దాపురం తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు: అడ్డగర్ల గుణ వంశీ
S/o. సురేంద్రనాథ్, కాండ్రకోట
పెద్దాపురం మండలం
సెల్: 8985957279

డిగ్రీ సర్టిఫికెట్ పడిపోయినది

అమలాపురం పట్టణం, సూర్య నగర్‌కి, చెందిన కుడుపూడి ఆది కిషోర్‌కు సంబంధించిన బీఎస్సీ డిగ్రీ ఒరిజినల్ & ప్రొవిజినల్ సర్టిఫికెట్ ది. 07-04-2025 తేదీన అమలాపురం గడియార స్తంభం సెంటర్‌కు ఆటోలో వెళ్ళుతుండగా పడిపోయినది. డిగ్రీ ఒరిజినల్ సీరియల్ నెంబర్: **71459,** రిజిష్టర్ నెంబర్: **99003105.** దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కుడుపూడి ఆదికిషోర్
S/o. స్వామి శెట్టి, డో.నెం. 5-4-29/4/1
సూర్య నగర్, అమలాపురం
సెల్: 8500823368, 7702100691

పాస్‌పోర్ట్ పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, రఘుదేవపురం, వడ్డీలపేట, డోర్ నెంబర్ 13-109 కాపురస్తులు సిబేరు సత్యం గారి కుమారుడు సిబేరు చిన్న నారాయుడు యావన్మందికి తెలియజేస్తున్నది ఏమనగా, నా యెక్క పాస్‌పోర్ట్ **G 6836687**, తేది. 03-02-2025 న సీతానగరం నుండి రాజమండ్రి వెళుతుండగా మార్గమధ్యంలో పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సిబేరు చిన్న నారాయణ
S/o. సత్యం, డోర్ నెం. 13-109,
వడ్డీలపేట, రఘుదేవపురం, సీతానగరం
మండలం, తూర్పుగోదావరి జిల్లా,
పిన్ కోడ్: 533287, సెల్ : 8919650915

IN THE HON'BLE COURT OF V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT : VISAKHAPATNAM
O.S.1221/2022

Between:
CANARA BANK,
(erstwhile Syndicate Bank)
Chinawaltair Branch,
Visakhapatnam ...Plaintiff
And
NR Travels, Rep by its Managing Partner Shri P Naresh & another ...Defendants

SUMMONS

To,
D-2: Sri Gadhi Ramesh,
S/o. Gadhi Apparao,
aged 49 years, Partner of
NR Travels, resident of D.No.4-57,
Kolimeru Nandivampu, East Godavari,
Andhra Pradesh-533401.

Please take notice that the above named Plaintiff has filed O.S. 1221/2022 against you and another and the said matter is posted on **25-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble court either in person or through duly instructed Advocate on **25-04-2025** at **10.30 A.M** to answer all material questions, failing which the above suit will be heard and determined in your absence, and the Hon'ble court will proceed further in accordance with law.

(By Order of the Hon'ble Court)
Smt. **N. Nalini,** Advocate
Visakhapatnam, Cell: 9346308183.

దస్తావేజు పడిపోయినది

పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, ఏ.పి.యస్.పి. క్యాంప్, సర్పవరం, అవంతినగర్, డోరు నెం.5-186/బి రు కాపురస్తులు కొంచ వీరాస్వామి, **S/o.** కొంచ రామకృష్ణ గారి యొక్క ఒరిజినల్ క్రయ దస్తావేజు ఈ క్రింది నుదహరించబడినది పడిపోయినది.

Land షెడ్యూల్ వివరం

S.No.	Date of Doct.	Doc.No.	మండలం	గ్రామం	సర్వే నెంబరు	Extent A.C
1	10-01-2008	36/2008	కిర్లంపూడి	ముక్కొల్లు	487/2, 487/3	2-47

ప్రయాణం చేయు సమయంలో మార్గమధ్యలో పడిపోయినదని తెలియజేసియున్నారు. ప్రస్తుతం వీరు రైతు నేస్తం Loan నిమిత్తం ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ, పిఠాపురం బ్రాంచ్‌లో Loan కొరకు నకలు కాపీపై దరఖాస్తు చేసియున్నారు. కావున దీనిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యడల 7 రోజులలో మాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. దీనికి భిన్నముగా ఏమి జరిగిననూ మేము తీసుకొనబడు సివిల్, క్రిమినల్ చర్యలకు పూర్తిగా బాధ్యులు అగుదురనియు ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

పిఠాపురం
16-04-2025 **ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ కాకినాడ, పిఠాపురం బ్రాంచ్**

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD.
O.S.No.447 of 2023

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.
And
Smt. Mahalakshmi Nandika, W/o Mr.Sathi Raju, Aged 56yrs, Occ: Private, D.No.5-177, Kothapeta Qarry Road, Davaleswaram, Rajamundry-533124.
..Defendant.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.447 of 2023 on the file of Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.1,65,689.65 pertaining to your credit card no. 4511-50xx-xxxx-2017. You are therefore directed to appear in person or through Advocate on-18.06.2025 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.NAGARAJ.
V.V.S.ANNARAM
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli,
Hyderabad. Cell:98496-66587

వేలం ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 7/2025
ఓ.యస్. నెం. 72/2018

Between:
కర్రి శ్రీధర్ రెడ్డి -డిక్రీ హోల్డర్
మరియు
కొత్త చలపతిరావు, (తండ్రి) మంగరాజు, హిందువు, వయస్సు 57 సం॥లు, డోరు నెం. 78-16-22, శ్యామలానగర్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
-జె.డి.ఆర్

పై నెంబరు డిక్రీ బాకీకి జడ్జిమెంట్ డెటార్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టు వారు సమక్షములో **ది. 01-05-2025 తేదీన ఉదయం 10.30 గంటల లగాయితు** బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చును. మిగతా వివరములకు డిక్రీ హోల్డరు గారి అడ్వకేటు ఆఫీసు నందు గాని, పై కోర్టు నజారతు ఆఫీసు నందు గాని తెలియజేయబడును.

వేలం కాబడు షెడ్యూలు ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కోలమూరు గ్రామం, కోలమూరు గ్రామపంచాయతీ, రాజమండ్రి సబ్-రిజిస్ట్రీలో చేరిన రిజాయితీ మెరక ఆర్.యస్. నెం. 733/1బి, 733/1సి యందు పి.ఆర్. నెం. 116/84 ద్వారా అప్రూవల్ పొందిన లే-అవటు దాఖలా ప్లాటు నెం. 3 యందు చ॥గ॥ 250 లు ఖాళీ నివేశ్న స్థలముకు హద్దులు, వివరము.

తూర్పు: రోడ్డు - అ. 45 లు. దక్షిణం: రోడ్డు - అ. 50 లు. పడమర: ప్లాటు నెం. 5 రు స్థలము - అ. 45 లు, ఉత్తరం: ప్లాటు నెం. 4 రు స్థలము - అ. 50 లు. సదరు హద్దుల మధ్య గల చ॥గ॥ 250 లు ఖాళీ నివేశ్న స్థలము, అందు మామూలు ఈజిమెంటు హక్కులతో సహా.

డిక్రీ హోల్డరు విలువ : రూ. 10,00,000/-
అమీనా కిమ్మత్తు : రూ. 12,50,000/-
జె.డి.ఆర్ కిమ్మత్తు: ఇవ్వలేదు
మార్కెట్టు విలువ : రూ. 25,00,000/- లు నిర్ణయించడమైనది.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
రాజమహేంద్రవరం వాడ్రేవునగర్, తిలక్ రోడ్డు
ది.15-4-25 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెం. 8/2025

పార్టీలు:
బల్లెన నారాయణరావు -పిటీషనరు
మరియు
1. పుక్కళ్ళ రామచంద్రరావు, (తండ్రి): రాము, హిందువు, వయస్సు 43 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2. పుక్కళ్ళ సీమ దేవి, (భర్త) రామచంద్రరావు, హిందువు, వయస్సు 30 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
3. పుక్కళ్ళ లాస్య ప్రియ, (తండ్రి) రామచంద్రరావు, హిందువు, వయస్సు 11 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
4. పుక్కళ్ళ లావణ్య ప్రియ, (తండ్రి) రామచంద్రరావు, హిందువు, వయస్సు 9 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
(రెస్పాండెంటులు 3 & 4 వార్లు మైనర్లు అయినందున గార్డియన్ 2వ రెస్పాండెంటు, పుక్కళ్ళ సీమ దేవి)
5. ది అఫీషియల్ రిసీవర్, జిల్లా కోర్టు కాంపౌండ్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా -రెస్పాండెటులు

పై పిటీషనరు 1వ రెస్పాండెంటును ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన ఇన్సాల్వెన్సీ పిటీషను పై కోర్టులో ది. 06-05-2025వ తేదీకు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషనులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు ఎదుట **ది. 06-05-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనరు తరపున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
రాజమహేంద్రవరం వాడ్రేవునగర్, తిలక్ రోడ్డు
ది.15-4-25 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.380/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... వాది
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... ప్రతివాది
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా **Abatemet** ని **setaside** చేయుటకు గాను సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.381/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... వాది
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... ప్రతివాది
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.379/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... వాది
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... ప్రతివాది
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు **Delay Condone** చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.